# అభివృద్ధిని గెలిపించండి

- బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దు
- బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి
- నందిపేట మండలం జోర్‌పూర్, సీహెచ్‌కొండూర్, గంగసారంలో, ఆర్మూర్ పట్టణంలో ప్రజా ఆశీర్వాద సభలు

నందిపేట/ ఆర్మూర్‌టౌన్, నవంబర్20: నియోజకవర్గ ప్రజలు చైతన్యవంతులు, భావితరాలపై బాగా లోచించి అభివృద్ధి, సంక్షేమాన్ని గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి కోరారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందేందుకు కారు గుర్తుకు ఓటువేసి తనను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నందిపేట మండలం జోర్‌పూర్, సీహెచ్‌కొండూర్, గంగసారంలో, ఆర్మూర్ పట్టణంలోని 4,21,5,6,7 వార్డుల్లో ప్రజాఆశీర్వాద సభలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు డప్పు వాయిద్యాలు, మంగళహారతులు, బోనాలు, బైక్ ర్యాలీలతో ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. మొదట ఆయన ఇంటింటికీ వెళ్లి ఓటర్లతో మాట్లాడారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. మళ్లీ బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. అనంతరం నిర్వహించిన సభల్లో ఆయన మాట్లాడారు. పట్టణంలో వార్డుల వారీగా ప్రగతి నివేదికలను చదివి ప్రజలకు వివరించారు. ఆర్మూర్ పట్టణం గత పాలకుల హయాంలో అభివృద్ధికి ఆమడదూరంలో ఉండేదని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక తొమ్మిదేండ్లలో పట్టణం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతోందన్నారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రాగానే అసరా పింఛన్లు రూ.5వేలకు, దివ్యాంగుల పింఛన్లు రూ.6వేలకు, రైతుబంధు ఎకరానికి రూ.10వేల నుంచి రూ.16వేలకు పెరుగుతాయని చెప్పారు. సౌభాగ్యలక్ష్మి పథకం కింత మహిళలకు నెలకు రూ.3000 భృతి ఇస్తామని, రూ.400కే వంటగ్యాస్ సిలిండర్ అందజేస్తామని, రూ.5లక్షల చొప్పున కేసీఆర్ బీమాను అమలు చేస్తామని అన్నారు. కేసీఆర్ పాలనలోనే ప్రజలకు న్యాయం చేకూరుతుందని అన్నారు. కారుగుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ మధుశేఖర్, పండిత్ పవన్, పూజ నరేందర్, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ముస్లింల అభ్యున్నతికి కృషి చేస్తా

ఆర్మూర్‌టౌన్, నవంబర్20: ముస్లింల అభ్యున్నతికి కృషి చేస్తానని ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని జిరాయత్‌నగర్ ముస్లిం మైనారిటీ ఫంక్షన్ హాల్లో సోమవారం నిర్వహించిన ముస్లింల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే మాట్లాడారు. సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలకూ అభివృద్ధి ఫలాలు అందాయని అన్నారు. ముస్లింలకు దేశంలో ఏ రాష్ట్రంలో లోనూ లేని విధంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. మరోసారి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మైనారిటీ నాయకులు, మత పెద్దలు పాల్గొన్నారు.



నందిపేట్ మండలం జోర్‌పూర్‌లో జీవన్‌రెడ్డిని సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఆర్మూర్‌లో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ప్రసంగాన్ని వింటున్న ప్రజలు


**FORMAT C-1**

**(For candidate to publish in Newspapers,TV)**

**Declaration about Criminal Cases**

(As per the Judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in W.P. (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name & address of Candidate : **PRASHANTH REDDY VEMULA RESIDENT OF H.NO.5-11, VELPUR VILLAGE AND MANDAL, NIZAMABAD. TELANGANA**

Name of Political Party : **BHARAT RASHTRA SAMITHI (BRS)**

Name of Election : **GENERAL ELECTIONS TO TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY 2023**

Name of Constituency : **019- BALKONDA**

I **PRASHANTH REDDY VEMULA** (Name of Candidate), a Candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

| Sl. No. | Name of Court | Case No. and dated | Status of case (s) | Section(s) of Acts concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | **Hon'ble Spl. Judicial Magistrate of II Class Court, Armoor, Nizamabad District.** | **FIR No. 161/2018 TS Police Station Morthad, Nizamabad District Dt:23/11/2018** | **- Pending -** | **Sec.188 IPC Disobedience to order duly promulgated by public servant** |

(B) Details about cases of conviction for criminal offences

| Name of court & date(s) of Orders (s) | Description of offence(s) & punishment imposed | Maximum Punishment imposed |
|---|---|---|
| - Nill - | - Nill - | - Nill - |


# బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

ఆర్మూర్, నవంబర్20: నియోజకవర్గంలోని వివిధ పార్టీలు, సంఘాల నాయకులు, సభ్యులు బీఆర్ఎస్‌లో చేరికలు నిత్యం కొనసాగుతున్నాయి. మండలంలోని మిర్ధాపల్లి గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, యాదవ సంఘం, ఎస్సీ యూత్, మాదిగ సంఘం, ముదిరాజ్ సంఘం సభ్యులు, బీసీ సంఘం నాయకులు, ఎస్సీ సంఘం నాయకులు, మైనార్టీ నాయకులు, రాంపూర్ గ్రామానికి చెందిన దళిత సంఘం సభ్యులు సోమవారం బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతూ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే అభ్యర్థి ఆశన్నగారి జీవన్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారందరికీ గుర్తింపు ఉంటుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్ల పరిపాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై గ్రామంలోని ప్రజలకు వివరించాలని, ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసేలా చూడాలని జీవన్‌రెడ్డి సూచించారు. కార్యక్రమంలో మిర్ధాపల్లి ఉప సర్పంచ్ మధు వర్మ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



జీవన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు

### 'బీఆర్ఎస్‌తోనే సంక్షేమ ఫలాలు'

మాక్లూర్/ఆర్మూర్‌టౌన్, నవంబర్20: బీఆర్ఎస్‌తోనే సంక్షేమ పథకాల అమలు సాధ్యమని, కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి జీవన్‌రెడ్డిని గెలిపించాలని పార్టీ నాయకులు కోరారు. మాదాపూర్, మామిడిపల్లి, ఒడ్యాట్‌పల్లి గ్రామాల్లో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తిరుమలరావు, శేఖర్‌రావు, భూమేశ్, వేణు, సురేశ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేగా జీవన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరుతూ పట్టణంలోని 33వ వార్డులో బీఆర్ఎస్ యువ నాయకుడు నారాయణపేట రాజేశ్ యువకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే చేపట్టిన అభివృద్ధి పనులు, సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.


**PUBLIC NOTICE**

General public are hereby informed that my client M/s Shriram Finance Ltd, Nizamabad Brach-I, Dist. Nizamabad agreed to accord Loan to Borrower: **Shaik Sumer Ahmed S/o. Shaik Basheer Ahmed,** Age 24 Yrs, Occ: Business, R/o.H.No.6-43/30/1A, Islampura, Nadipally (V) Dichpally (M), Nizamabad (Dist) mortgage of the schedule referred property of **Bilqees Begum.** The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property... Hence this notice.

**SCHEDULE OF THE PROPERTY**

All that the part of Open plot Nos.41 & 42 lies in Sy.No.347 **admeasuring total area 164.44 Sq.Yds or 137.49 Sq.Mtrs** situated at Nadipally village shivar, Dichpally Mandal, Nizamabad District within the limits of Gram Panchayat Nadpally, under the jurisdication of Regn. sub Dist. Nizamabad Rural and Regn.Dist. Nizamabad (Subject matter of the Regd.Sale Deed Doct No. 5208/2018 Dt.19.06.2018, SRO Nizamabad Rural), Part of Plot No.41 area 82.22 Sq.Yds out of 88.88 Sq.Yds. Part of Plot No.42 area 82.22 Sq.Yds out of 88.88 Sq.Yds **Total area 164.44 Sq.Yds**

**Bounded by (Within one boundary): North:** Plot No.40, **South:** 20'-0" wide road, **East:** Remaining part of same Plot Nos.41 & 42, **West:** 20'-0" wide road.

**Sd/- R.JAGADISHWER RAO**, Advocate, Subhash Nagar, Nizamabad. Cell:9848094409




మాదాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు